సూర్య
18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 06, ఏప్రిల్ 2025 పేజీలు - 8

ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా....

# పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రుల మాదిరిగానే ఉచిత వైద్య సేవలు...

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమా ఆటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రుల మాదిరిగానే ఉచిత వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 23.75 కోట్ల రూపాయలతో నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్‌ను ప్రారంభించారు. రానున్న సంవత్సర కాలంలో అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు. గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులలో లివర్, కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే 22 కోట్ల ఎల్ఓసిలు ఇవ్వడం జరిగిందని, ఉదయం ఎల్ఓసికి దరఖాస్తు చేసుకుంటే సాయంత్రంలోగా ఎల్ఓసి ఇస్తున్నామన్నారు. హైదరాబాద్, వరంగల్ తర్వాత అతిపెద్ద పట్టణాలలో నల్గొండ ఒకటని, నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య సౌకర్యాలు కల్పించడం జరిగిందని, గాంధీ, నీలోఫర్ తర్వాత ఎక్కువ ప్రసవాలు ఇక్కడ జరుగుతున్నాయన్నారు. హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి, నార్కెట్పల్లి- అద్దంకి జాతీయ రహదారి ఉండడం క్రిటికల్ కేర్ యూనిట్ అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. కేవలం సంవత్సర కాలంలో క్రిటికల్ కేర్ యూనిట్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలకు అనుబంధంగా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ఉన్నందున వసతులు కల్పించేందుకు అవకాశం ఉందని, మరో మూడు కోర్సులు మెడికల్ కళాశాలకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

మిగతా 2లో

# సన్న బియ్యం తూకంలో వ్యత్యాసం

- నష్టాలలో రేషన్ డీలర్లు - రెండు కేజీల వరకు తరుగు

- మిల్లర్ల మాయాజాలమా - అధికారుల తనిఖీలు నిర్లక్ష్యమా ?



మునగాల, మేజర్‌న్యూస్ : సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ రేషన్ డీలర్లకు తలనొప్పిగా మారింది. సంచుల్లో తరుగు వస్తుండటంతో రేషన్ డీలర్లు నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో సంచికి రెండు కిలోల వరకు తగ్గుతుందని ఇప్పటివరకు దొడ్డు బియ్యం పంపిణీ చేయటంతో చాలామంది వినియోగదారులు తీసుకెళ్లటానికి ఆసక్తి చూపక డీలర్ల వద్దనే ఉండిపోవడం, లేకుంటే డీలర్లకే విక్రయించడంతో సంచుల్లో తరుగు వచ్చినా భరించారు. ప్రస్తుతం సన్నబియ్యం పంపిణీ చేస్తుండటంతో ప్రతి రేషన్ కార్డు దారుడు తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో బస్తాల్లో తూకం వ్యత్యాసం పై ఉన్నంత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని డీలర్లు భావిస్తున్నారు. ధాన్యం మర పట్టిన తర్వాత బియ్యాన్ని సక్రమంగా తూకం వేయకపోవడంతో ఈ సమస్య నెలకొంది అని చెబుతున్నారు. వాస్తవంగా ఒక్కో సంచి తూకం 50.500 కిలోలు ఉండాలి. అయితే ఒక బస్తా తూకం వేయగా 48.360 కిలోలే ఉంటుందని డీలర్లు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఒక్కో సంచికి రెండు కిలోల నష్టం వస్తుంది. అంటే ఒక్క డీలర్లకు 100 సంచుల బియ్యం కేటాయిస్తే దాదాపు రెండు క్వింటాల తరుగు వస్తుంది.



# బాబు జగ్జీవన్ రామ్ యువత ఆదర్శంగా తీసుకోవాలి

## రాష్ట్ర, రోడ్లు, భవనాలు, సినిమా ఆటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ జిల్లా బ్యూరో**

యువత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌ను ఆదర్శంగా, స్పూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అంటరాని వారికి తన జీవితాన్ని అంకితం చేశారని, అందరూ సమానంగా ఉండాలని, అంటరానితనమన్నదే ఉండకూడదని, అంటరానితనం నిర్మూలనకు కృషి చేశారన్నారు. వ్యవసాయ, రక్షణ శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా ఎన్నో మార్పులను తీసుకొచ్చారని, ప్రత్యేకించి వ్యవసాయంలో హరిత విప్లవానికి కృషి చేశారన్నారు. ఈరోజు దేశంలో ఎగుమతులు ఉచ్చ స్థాయిలో ఉన్నాయంటే దానికి కారణం జగ్జీవన్ రామ్ అని అన్నారు.జగ్జీవన్ రామ్ కూతురు మీరా కుమార్ లోకసభ స్పీకర్‌గా తెలంగాణ బిల్లును పాస్ చేయడంలో ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. నల్గొండ జిల్లాలో అభివృద్ధిలో భాగంగా ఈనెల 7న అడ్వాన్సుడ్ టెక్నాలజీ కేంద్రాన్ని ప్రారంభించనున్నామని, దీని ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించడం ప్రత్యంకించి దళితులకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేయడం అభినందనీయమని పోలీస్ శాఖను అభినందించారు. ప్రతి ఒక్కరూ క్రమ పద్ధతిలో జీవన విధానం మలచుకొని ముందుకు వెళ్లి జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళులర్పించిన వారమవుతామని అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ ను బాగు చేయించేందుకు 25 లక్షల రూపాయలను జిల్లా మినరల్ ఫండ్ నుండి ఇవ్వాలని ఆయన జిల్లా కలెక్టర్‌తో కోరారు. అంతేకాక తన ఎమ్మెల్యే నిధుల నుండి మరికొంత మొత్తాన్ని ఇస్తామన్నారు. రాజీవ్ యువ వికాసం కింద దళితులకు స్వయం ఉపాధి అవకాశాలు

మిగతా 2లో

# సన్న బియ్యం పథకం... పేదవాడి ఆత్మగౌరవ పథకం...

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి

**నల్గొండ జిల్లా బ్యూరో**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకం అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా, నార్కెట్‌పల్లి మండలం, ఎల్లారెడ్డిగూడెంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంతో కలిసి సన్న బియ్యం లబ్ధిదారు మేడి అరుణ ఇంట్లో సన్నబియ్యంతో వండిన భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా

మిగతా 3లో



శాంతి భద్రతలతో పాటు...

# సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం...

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమా ఆటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ జిల్లా బ్యూరో**

శాంతి భద్రతలతో పాటు, సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పోలీస్ శాఖను అభినందించారు. జిల్లా పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో శనివారం నల్గొండ జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాలో కనీసం 30 వేల

మిగతా 3లో



### అడవిదేవులపల్లి పోలీస్ స్టేషన్ నుండి

# జాబ్ మేళాకు తరలిన నిరుద్యోగులు : ఎస్ఐ శేఖర్



అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ : అడవిదేవులపల్లి మండలం నుండి నల్గొండ జిల్లా ఎస్పీ ఏర్పాటు చేసిన జాబ్ మేళాకు రెండు బస్‌లలో 90 మంది నిరుద్యోగులు నల్గొండకు వెళ్ళడం జరిగింది. ఈ జాబ్ మేళా గురించి గత వారం రోజులుగా మండల పరిధిలో అవగాహన కల్పించిన అడవిదేవులపల్లి పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు ఎస్ఐ శేఖర్ తెలిపారు.

### శ్రీ మాతృ సేవా సమితి ఆధ్వర్యంలో

# మృతురాలి కుటుంబ సభ్యులకు బియ్యం అందజేత



బీబీనగర్, మేజర్‌న్యూస్ : మండలంలోని వెంకిర్యాల గ్రామంలో మంద రేణుక ఇటీవల మృతి చెందారు. వారి దశ దినకర్మకు శ్రీ మాతృ సేవా సమితి సభ్యులు 50 కేజీల బియ్యం శనివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ. కార్యక్రమంలో మాతృ సేవా సమితి అధ్యక్షులు, మాజీ వార్డ్ నెంబర్ తలారి మల్లేష్ ముదిరాజ్, ఏం.సత్యనారాయణ, చింతల మహిపాల్ రెడ్డి, సి.హెచ్.జంగయ్య, కంటే మహేష్, అనిల్, టంగుటూరి గణేష్, టంగుటూరి శివ,కాశి విశ్వనాధ్ చారి, జిల్కపల్లి అశోక్, నకీర్త శ్రీనివాస్, అరిగి లింగం, శ్రీరామ్ భాస్కర్,చింతల సురేందర్, ఉపల వెంకటేష్, సూర్వి భాస్కర్, నోముల శ్రీరాములు, యాకారి స్వామి, బూరుగుపల్లి వెంకటేష్, జంగా సాయి, మహేందర్ రాజ్, విజయ్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గంట్ల దేవేంద్రమ్మకు నివాళులు

### ఎమ్మెల్యే వేముల వీరేశం



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండల పరిధిలోని పెద్ద కాపర్తి గ్రామానికి చెందిన గంట్ల బుగ్గారెడ్డి మాతృమూర్తి గంట్ల దేవేంద్రమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శనివారం ఆమె నివాసానికి వెళ్లి దేవేంద్రమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం, బత్తుల దయాకర్ రెడ్డి, నీలకంఠ లింగస్వామి, తెలుసూరి సైదులు తదితరులు ఉన్నారు.

# వృద్ధాశ్రమములో నిత్యావసరాలు పంపిణీ




చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మున్సిపాలిటీ తాజా మాజీ కో ఆప్షన్ సభ్యుడు పాటి మాధవరెడ్డి – అరుణ దంపతుల కుమారుడు పాటి వరుణ్ రెడ్డి జన్మదిన వేడుకను పురస్కరించుకుని శనివారం చిట్యాలకు చెందిన రహదారి ప్రమాదంలో తీవ్ర గాయలపాలై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న రామదాసు అనే పేద కార్మికుడికి 25 కిలోల బియ్యం, వెయ్యి రూపాయల నగదును మాధవరెడ్డి దంపతులు అందజేశారు. నార్కెట్‌పల్లిలోని ఆదరణ వృద్ధాశ్రమంలో వృద్ధ మహిళలకు 25 కిలోల బియ్యం, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జనగాం రవీందర్ గౌడ్, కార్యదర్శి రేగులగడ్డ నరసింహ గౌడ్, కోశాధికారి కొల్లోజు శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు వరకాంతం భాస్కర్ రెడ్డి, వనమా వెంకటేశ్వర్లు, ఏనుగు క్రాంతిరెడ్డి, గంగాపురం భాస్కర్ గౌడ్, లక్ష్మయ్య గౌడ్, బాలగోని రాజు గౌడ్, పంతంగి కరుణాకర్ గౌడ్, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# నేడు సీతారాముల స్వామి కళ్యాణం



మునగాల, మేజర్‌న్యూస్ : శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా నేడు మునగాల మండల కేంద్రంలో సీతారామచంద్ర స్వామి వారి సన్నిధిలో సీతారాముల కళ్యాణ మహోత్సవ శ్రీరామనవమి సందర్భంగా దేవాలయంలో ఉదయం 6:00 గం" సీతా రామచంద్ర స్వామి వారికి అభిషేకం, 11:00 గం"లకు స్వామి వారికి పట్టు వస్త్రాల సమర్పణ, 11:42 నిమిషాలకు సీతారాముల వారి కళ్యాణ మహోత్సవంతో పాటు 1:00గంలకు అన్నదానం కార్యక్రమం, సాయంత్రం 6:00 గంటలకు రథోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయని దేవాలయం కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

### స్నేహితుని కుటుంబ సభ్యుల పేరు మీద ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి

# మానవత్వం చాటుకున్న తోటి విద్యార్థులు

మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 2005–2006 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఇటీవల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఆత్మీయ సమ్మేళనంలో చనిపోయిన తోటి విద్యార్థులకు ఘన నివాలుర్పించి వాళ్ళ పిల్లలకు తోచినంత సహాయం చేయాలని తీర్మానం చేసుకున్నారు. అట్టి తీర్మానం మేరకు శనివారం స్నేహితులు అందరూ ఒక దగ్గర కలుసుకొని చనిపోయిన పిల్లలకు మనిషికి రూ.15000/- రూపాయలు చొప్పున ఫిక్సడ్ డిపాసిట్ చేసి బుక్‌లను అందజేశారు. అలాగే 50 కేజీల రైస్, సరిపడ కిరాణ సామాను అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కంచర్ల సందీప్, పందుల రవిశంకర్, గోలి శ్రీను, బూరుగు రవీందర్, మిర్యాల రవి, యనమల మహేష్, కోరే రాజమల్లు, పందుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# బాబు జగ్జీవన్ రామ్ యువన సంఘం అధ్యక్షునిగా దుబ్బ రవి కుమార్



మునుగోడు, మేజర్‌న్యూస్ : బాబు జగ్జీవన్ రామ్ యువన సంఘం మునుగోడు మండల అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన దుబ్బ రవి కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మునుగోడు మండల కేంద్రంలో కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా పందుల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా పందుల రవితేజ, కోశాధికారిగా దుబ్బ పురుషోత్తం, కార్యదర్శిగా పందుల నరేష్ లను ఎన్నుకున్నారు.అనంతరం నూతన అధ్యక్షుడు దుబ్బ రవి కుమార్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు నా వంతు కృషి చేస్తానని మరియు నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నూతన ఎన్నికైన కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రుల మాదిరిగానే ఉచిత వైద్య సేవలు...

(మొదటిపేజీ తరువాయి)

అందువల్ల క్రిటికల్ కేర్ యూనిట్లో అవసరమైన లిఫ్టు, వెంటిలేటర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. పేద ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్‌కి వెళ్లి కార్పొరేట్ వైద్యం పొందలేరు కాబట్టే రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచిందని, అంబులెన్స్ సౌకర్యంతో పాటు, అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఆయన వెల్లడించారు. దేవరకొండ లాంటి మారుమూల గిరిజన ప్రాంతాలలో సైతం ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల వైద్య సేవలను ప్రభుత్వ ఆసుపత్రులలో అందించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్ ఆసుపత్రి సూపరింటెండెంట్ అరుణకుమారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఆస్పత్రి వైద్యులు, ఇతర అధికారులు, టిఎస్ఎంఐడిసి ఈ ఈ జైపాల్ రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా 50 పడకలతో అదునాతన సౌకర్యాలతో నిర్మించిన ఈ క్రిటికల్ కేర్ యూనిట్లో డయాలసిస్ యంత్రాలు, క్రిటికల్ కేర్ యంత్రాలు, అడ్వాన్స్ మానిటరింగ్ యంత్రాలు, పేషెంట్ మానిటర్లు, 24/7 కేర్ యంత్రాలు ఉన్నాయన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ యువత ఆదర్శంగా తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా దళిత యువతకు అయిన విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలో ఎస్సి స్టడీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని, అంతేగాక వన్ టౌన్‌లో ఉన్న లైబ్రరీ పూర్తిగా శిథిలావస్థలో ఉన్నందున దాని స్థానంలో మోడల్ లైబ్రరీని కడతామని, ఎస్ఎల్ బి సి వద్ద 25 ఎకరాలలో అన్ని వర్గాల వారికి 6 నుండి 12వ తరగతి వరకు చదివేందుకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నామని, ఇందుకు ప్రభుత్వం 30 కోట్ల రూపాయలు ఇదివరకే మంజూరు చేసిందని వచ్చే నెలలో టెండర్లు పిలవనున్నామనిమంత్రి వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఎలాంటి వనరులు లేని బీహార్ లాంటి అత్యంత వెనుకబడిన "ఆరా" ప్రాంతం నుండి వచ్చిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అంచలంచలుగా ఎదుగుతూ భారత ఉప ప్రధానిగా అయ్యారని, వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని, ప్రతి ఒక్కరూ వారి వ్యూహాన్ని నేర్చుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా తన స్పష్టమైన మార్పు చూయించారన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడన్నారు. ఈ సందర్భంగా వారు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకుముందు మర్రి గూడా చౌరస్తాలో ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీ నారాయణ, రామరాజు, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, దుబ్బ అశోక్ సుందర్, బొర్రా సుధాకర్, కిన్నెర శ్రీనివాస్ తదితర దళిత నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ టీచర్ రాచకొండ ప్రభాకర్‌ను ప్రత్యేకంగా అభినందించిన ఎస్పీ

## డ్రగ్స్, మాదక ద్రావ్యాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు



హాలియా, మేజర్‌న్యూస్ : తడక మళ్ళ గ్రామానికి చెందిన రాచకొండ ప్రభాకర్ ప్రస్తుతం సూర్యాపేట జిల్లా గోరంట్ల హైస్కూల్ నందు స్కూల్ అసిస్టెంట్ తెలుగు టీచర్‌గా పని చేయుచు యువకులు మత్తుకు డ్రగ్స్‌కు అలవాటు పడి తమ జీవితా లను ఆగం చేసుకుంటూ తల్లిదండ్రులకు కడుపుకోత జరుగుతుంది అని డ్రగ్స్, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా వినూత్నంగా స్వచ్ఛందంగా ప్రచారం చేస్తున్నాడు. శనివారం మన నల్గొండ ఎస్పీ ఆఫీస్ పరేడ్ గ్రౌండ్ యందు మెగా జాబ్ మేళా నిర్వహించిన సందర్భంగా టీచర్ ప్రభాకర్‌ను మన హాలియా ఎస్ఐ సతీష్ రెడ్డి, ఐడి పార్టీ శ్రవణ్ ఆహ్వానం మేరకు అక్కడికి వచ్చి యువకులకు డ్రగ్స్ మరియు మత్తు పానియాల వల్ల జీవితాలు ఆగం అవుతాయి అంటూ తెలియపరచడం జరిగింది. ఇట్టి విషయం గమనించిన ఎస్పీ ప్రత్యేకంగా టీచర్ ప్రభాకర్‌ని అభినందించారు.

# ఇసుక ట్రాక్టర్ల పట్టివేత, కేసు నమోదు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని యడవల్లి, వెంకేపల్లి గ్రామాల సమీపంలో గల పాలేరు వాగు నుండి శుక్రవారం రాత్రి అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేంద్రనాథ్ తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలించినట్లయితే వాల్టా చట్టం కింద కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మన ఇసుక మన వాహనం వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకునే విధానం ద్వారానే ఇసుకను పొందాలని అక్రమంగా ఇసుకను తరలించవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మద్యానికి డబ్బులు ఇవ్వలేదని కన్నతల్లిని కడతేర్చిన కుమారుడు



బీబీనగర్,మేజర్,న్యూస్‌: మద్యానికి డబ్బులు ఇవ్వలేదని కన్న తల్లినే కుమారుడు కర్రతో మోది హతమార్చిన సంఘటన శనివారం మండలంలోని కొత్తతండాలో చోటు చేసుకుంది.సిఐ ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొత్తతండాకు చెందిన భానోతు శ్రీను మద్యానికి బానిసయ్యాడు.తాగిన మైకంలో భార్యతో ప్రతిరోజు గొడవ పడుతూనే ఉంటాడు. శుక్రవారం తల్లి అయిన భానోతు మోజి వద్దకు వచ్చి మద్యానికి డబ్బులు కావాలని అడగగా తల్లి మందలించడంతో మద్యం మత్తులో ఉన్న శ్రీను కన్నతల్లి అని చూడకుండా కర్రతో తలపై మోదడంతో తీవ్ర గాయాలు అయ్యి మోజి మరణించింది.మోజి చెల్లి తేజవత్ హాంకు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితున్ని శనివారం అరెస్టు చేసి భువనగిరి కోర్టు నందు ప్రవేశపెట్టి జైలుకు తరలించామని సిఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

# సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం...

(మొదటిపేజీ తరువాయి)

బేసిక్ పే నుండి ఉద్యోగాలు ఇవ్వడం సంతోషమని అన్నారు. పోలీసులు 24 గంటలు పని చేసే ఉద్యోగులుగా ప్రజల భద్రతతో పాటు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ముఖ్యంగా నల్గొండ జిల్లాలో పోలీస్ తరఫున ఇంత పెద్ద జాబ్ మేళా నిర్వహించడం జిల్లాలో మొదటిదని అన్నారు. ఈ జాబ్ మేళాలో ఉన్నత చదువులు చదివిన వారు కూడా ఉద్యోగాల కోసం వచ్చారని అన్నారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మరో జాబ్ మేళాను త్వరలోనే నల్గొండలో ఏర్పాటు చేస్తామన్నారు. మాదక. ద్రవ్యాల రహిత జిల్లాగా నల్గొండ జిల్లాను తీర్చిదిద్దడంలో మిషన్ పరివర్తనను అమలు చేయడం, అలాగే ఇతర సామాజిక సేవా కార్యక్రమాలను చేయడం అభినందనీయమన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఇలాంటి సామాజిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన వారికి నియామక పత్రాలను అందజేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ మాట్లాడుతూ మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన వారు మొదటిసారి వేతనం తక్కువగా ఉన్నప్పటికీ నిరాశపడవద్దని, అనుభవం కోసం కృషి చేయాలని,తాను కూడా మొదటి సారి 18000 /-రూపాయల ఇంటర్న్షిప్ తో బొంబాయి లో పని చేశానని తెలిపారు. ఎంత దూరంలో ఉద్యోగం వచ్చినా పనిచేయాలని, భవిష్యత్తులో మంచి అవకాశాలు పొందేందుకు ఇది ఉపయోగపడు తుందని అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ పోలీస్ ఆధ్వర్యంలో పరేడ్ మైదానంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు 112 కంపెనీలు వచ్చాయని, సుమారు 2500 ఖాళీలు ఈ జాబ్ మేళాలో భర్తీ చేయనున్నామని, 4,000 మంది అభ్యర్థులు ఇప్పటివరకే రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. ఇప్పటివరకు ఎక్కువగా 45 వేల జీతానికి ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని అన్నారు. యువత సంఘవిద్రోహ శక్తులుగా తయారు కాకుండా ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించడం ద్వారా వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో ఈ జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉద్యోగాలు పొందిన వారు మొదటి ఉద్యోగం అని తేలికగా తీసుకోకుండా, కష్టపడి పని చేయాలని, రానివారు నిరాశ పడవద్దు అని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రెండు నెలల క్రితం యువతేజం అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని, ప్రతి గ్రామంలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ ను ఏర్పాటు చేశామని చెప్పారు. ఏ ఎస్పీ మౌనిక వందన సమర్పణ చేయగా, డీఎస్పీ శివరాంరెడ్డి, జాబ్ కో-ఆర్డినేటర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకం... పేదవాడి ఆత్మగౌరవ పథకం...

(మొదటిపేజీ తరువాయి)

ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు అయిందని, అయితే ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు మాత్రమే కాకుండా, ఇవ్వని హామీలనుసైతం అమలు చేస్తున్నదని, ఉచిత బస్సు, 500 రూపాయలకే ఎల్పీజీ కనెక్షన్, గృహజ్యోతి, రైతు భరోసా, రైతు భీమా, రుణమాఫీ వంటి పథకాలను అమలు చేస్తున్నామని, త్వరలోనే రాజీవ్ యువశక్తి పథకం కింద నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కింద నాలుగు లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం ఇవ్వనున్నమన్నారు. సన్న బియ్యం పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకం అని, అలాంటిది జగ్జీవన్ రామ్ జయంతి రోజున పేద దళిత మహిళ అరుణ ఇంట్లో భోజనం చేయడం సంతోషంగా ఉందన్నారు. నిజమైన తెలంగాణ పేదవాడు కలల కన్న తెలంగాణ ఇదేనని ఆయన తెలిపారు. ఇప్పటివరకు దొడ్డు బియ్యం ఇస్తే వాటిని పాలిష్ చేసి తిరిగి రీసైకిలింగ్ చేసి మిల్లర్లు అమ్ముతున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ఉగాది రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లా హుజూర్నగర్ నుండి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, 3 కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. తాము 21 లక్షల మంది పేర్లను రేషన్ కార్డులలో కొత్తగా చేర్చడం జరిగిందని, మరో 21 లక్షలు చేర్చనున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హాయములో బ్రాహ్మణ వెల్లెముల పథకాన్ని మూలన పెట్టిందని ,పదేళ్లలో నత్త నడక నడిచిన బ్రాహ్మణ వెల్లేముల కు 100 కోట్ల రూపాయలను కేటాయించి బ్రాహ్మణ వెల్లేములవెళ్లకు నీటిని తీసుకురావడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వ హాయంలో పేదల కళ్ళలో సంతోషం కనబడుతున్నదని అన్నారు. చిన్నతనంలో తాను కూడా కింద కూర్చుని ఇలాగే భోజనం చేశానని, తమ ప్రభుత్వం అన్ని వర్గాలను సమానంగా చూస్తుందని, కులమతాలకు అతీతంగా అందరూ మంచి చదువులు చదువుకోవాలని యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అణగారిన వర్గాల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి మరువలేనిదని చెప్పారు. రాబోయే కాలంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం నిర్మించి ఇవ్వనున్నదని, ముందుగా ప్లాట్లు ఉన్నవారికి ఇండ్లు నిర్మించి ఇస్తుందని, ప్లాట్లు లేని వారికి స్థలం ఇచ్చి ఇండ్లు నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. ఆదివారం నిర్వహించనున్న శ్రీరామనవమి సందర్భంగా ఆయన రాష్ట్ర, జిల్లా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి, నార్కెట్ పల్లి తహసిల్దార్ తదితరులు ఉన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జీవితం యువతకు మార్గదర్శకంగా నిలవాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతు రావు




భువనగిరి, మేజర్‌న్యూస్ : సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలని జిల్లా కలెక్టర్ హనుమంతు రావు యువతకు సూచించారు.శనివారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని ప్రిన్స్ కార్నర్ వద్ద నిర్వహించిన డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకల సందర్భంగా, జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, వివిధ సంఘ నాయకులతో కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డా. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా మాత్రమే కాకుండా, స్వాతంత్ర్యం అనంతర భారత నిర్మాణంలో అపూర్వమైన సేవలు అందించిన మహనీయుడని అన్నారు. 1908 ఏప్రిల్ 5న జన్మించిన ఆయన,స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని, అనంతరం దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకుడిగా నిలిచారని తెలిపారు. ఆయన అత్యంత కాలం కేబినెట్ మంత్రిగా కొనసాగిన ఘనత గల నేత మాత్రమే కాకుండా, భారత మాజీ ఉప ప్రధాన మంత్రిగా,కార్మిక శాఖ మంత్రిగా, వ్యవసాయ మంత్రిగా, రక్షణ మంత్రిగా వివిధ కీలక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. వ్యవసాయ మంత్రిగా పనిచేసి గ్రీన్ రివల్యూషన్‌ను సమర్థవంతంగా అమలు చేసి దేశాన్ని ఆహార ధాన్యాల పరంగా స్వయం సమృద్ధిగా మార్చిన వారని పేర్కొన్నారు. రక్షణ మంత్రిగా ఇండో-పాక్ యుద్ధ సమయంలో భారతదేశానికి విజయాన్ని సాధించిపెట్టడంలో ఆయన నాయకత్వం విశేషమని,బంగ్లాదేశ్ స్వాతంత్ర్యంలో ఆయన పాత్రను మరువలేమని అన్నారు. విద్యార్థులు ఆయన ఆదర్శంగా తీసుకొని తరతరాలుగా మార్చేది చదువు ఒక్కటే కావున కష్టపడి చదువుకొని సమాజంలో ముందు ఉండాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి ఆర్థికంగా ఎదగాలని అన్నారు. సామాజిక విప్లవానికి ఆయన చేసిన కృషి అపూర్వమని, డా.బి.ఆర్.అంబేద్కర్ తీరునే ఆయన కూడా అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడారని తెలిపారు. అంటరానితనాన్ని నిర్మూలించేందుకు చేసిన కృషి సమాజానికి దిశానిర్దేశకంగా నిలిచాయని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన నేతగా బాబు జగ్జీవన్ రామ్ భారత చరిత్రలో నిలిచిపోయారని అభిప్రాయపడ్డారు.పట్టణంలోని మిగిలి ఉన్న అంబేద్కర్ భవన నిర్మాణ పనులు త్వరలో పూర్తి చేసుకొని ప్రారంభించుకొని విద్యార్థులు చదువుకోవడానికి ఒక మంచి అవకాశం ఉందని అన్నారు. నేటి యువత ఆయన జీవితం నుండి ప్రేరణ పొందాలాని, ఆయన ఆదర్శాలను అనుసరించాలని నాచారం బ్రాంచ్ కోరారు. ప్రభుత్వం యువకుల కోసం రాజీవ్ యువ వికాసం ప్రవేశపెట్టినందున ఈనెల 14వ తేదీ వరకు గడువు ఉన్నందున ప్రతి ఒక నిరుపేద కుటుంబాలు దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం అందించే రాయితీని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, ఎస్సీ కులాల సంక్షేమ, అభివృద్ధి శాఖ అధికారి వసంత కుమారి, ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ శ్యాంసుందర్, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య, ఇతర జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్ రాజలింగం, మాజీ మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్ ఇతర ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఆర్డీవో సూర్యనారాయణ

కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్ని కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని పండించిన పంటను కేంద్రాల్లోని విక్రయించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ లు కోరారు. శనివారం కోదాడ మండలంలోని తోగరాయి, మున్సిపాలిటీ పరిధిలోని తమ్మర లో ఏర్పాటు చేసిన కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస రెడ్డి, రైతులు,రైతు సంఘాల నాయకులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ



చింతపల్లి, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వము ప్రజా ప్రభుత్వం. మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్. బాలునాయక్ సూచన మేరకు మండలంలోని వివిధ గ్రామాలలో బియ్యం పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. గోడకండ్ల,మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లో మాజీ ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్ పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా నాయకులు అంగిరేకుల గోవర్ధన్, ఊరే లక్ష్మణ్, మాస భాస్కర్, గ్యార పోశయ్య, ఖలీల్, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, రేషన్ షాప్ డీలర్ల యజమానులు పాల్గొన్నారు. తీదేడు గ్రామంలోని సన్న బియ్యం రేషన్ పంపిణీ కేంద్రాలలో గ్రామ మాజీ సర్పంచ్‌లు కాయితి జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, పాల్గొన్నారు. గ్రామ శాఖ అధ్యక్షులు శివర్ల. శంకర్ యాదవ్, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.గ్రామ పెద్దలు, ప్రజలతో కలిసి సన్న బియ్యం పంపిణీని కార్యక్రమంలో పాల్గొన్నట్లు దేవరకొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల రాకేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల. రాకేష్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్టంలో లేని విధంగా మన తెలంగాణ రాష్టంలో రాష్ట ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రాష్టవ్యాప్తంగా గ్రామాలలో ప్రజలకు ఇకనుంచి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతుందని తెలిపారు. గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేసేవారని వాటిని ప్రజలు సరిగా ఉపయోగించుకునే వాళ్ళు కాదని అందుకోసమే కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ సన్న బియ్యం అందించాలనే మంచి ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. అదేవిధంగా త్వరలోనే నూతన రేషన్ కార్డులను కూడా అర్హులైన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ నియోజకవర్గ అభివృద్ధికి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి, గ్రామాల అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, మాజీ ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, చింతపల్లి మాజీ సర్పంచ్ ముచ్చర్ల గిరి తెలిపారు.

**మునుగోడు :** నిరుపేదల కడుపు నింపడమే ప్రభుత్వ లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ



జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చల్మెడ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పంపిణీనీ ఎక్కడ దుర్వినియోగం చేసినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పథకంను ప్రతి ఒక్క లబ్దిదారుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీలర్ మహేష్, ఉప్పరబోయిన నరసింహ, బొమ్మరబోయిన లాలు, బాతరాజు సత్తయ్య, కొంక శంకర్, కొంక చంద్రయ్య, పగిల్ల శ్రీరాములు, గాదెపక యాదయ్య, గుండెబోయిన రమేష్, గంట వెంకటరెడ్డి, గాదెపక సైదులు, పి.యాదయ్య, కె.యాదయ్య, గంగాదేవి గాలయ్య, మల్లమ్మ, ఎల్లయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

### ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి

## జన్మదిన వేడుకల్లో గిరిధర్ రెడ్డి

నూతనకల్, మేజర్‌న్యూస్ : యువకిశోరం, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం సూర్యాపేటలోని వైట్ హౌస్‌లో నిర్వహించగా తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి పూలమాలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు యాస జనతా రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ యాదవ్, సీనియర్ యువజన కాంగ్రెస్ నాయకులు బద్దం ప్రశాంత్ రెడ్డి, బండపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ పోలీస్ స్టేషన్ ఆవరణలోఅగ్ని ప్రమాదం

### - పలు కేసుల్లో పట్టుబడ్డ నాలుగు వాహనాలు దగ్ధం
### - పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న పెట్రోల్ బంక్
### - సకాలంలో మంటలు ఆర్పటంతో తప్పిన ప్రమాదం



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం పట్టపగలు అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో పలు కేసుల్లో పట్టుబడ్డ రెండు కార్లు, ఒక వ్యాను, ఒక డీసీఎం వాహనం మొత్తం నాలుగు పూర్తిగా దగ్ధమయ్యాయి. మంటలు వ్యాపించిన వెంటనే పోలీసులు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. పోలీస్ స్టేషన్ పక్కనే పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంకు ఉన్నది. సకాలంలో మంటలు ఆర్పటం వలన పెద్ద ప్రమాదం తప్పింది. ప్రమాదానికి కారణం పోలీస్ స్టేషన్ పక్కనే చెత్తకు ఎవరో నిప్పు పెట్టడంతో గాలికి నిప్పురవ్వలు లేచి వచ్చి వాహనాల మీద పడటంతో అంటుకున్నట్లు సమాచారం.

# వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి

### - మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
### - శుద్ధి చేసిన త్రాగునీరు ప్రతి ఒక్కరికి అందాలి
### - పాత ట్యాంకులకు రంగులు వేసి మిషన్ భగీరథ ట్యాంకులుగా మార్చిన గత ప్రభుత్వం



మునుగోడు, మేజర్‌న్యూస్ : వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం మండల కేంద్రంలోని తన వ్యక్తి గత క్యాంపు కార్యాలయంలో మునుగోడు నియోజకవర్గంలో త్రాగునీటి సమస్య పై నల్గొండ, యాదాద్రి జిల్లాలకు చెందిన మిషన్ భగీరథ అధికారులు, మునుగోడు నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులతో కలిసి మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు స్థానిక నాయకులు అధికారులు అలర్ట్‌గా ఉండి తాగునీటి సమస్య రాకుండా కలిసి పనిచేయాలని సూచనలు చేశారు. గత ప్రభుత్వం పాత ట్యాంకులకు రంగులు వేసి మిషన్ భగీరథ ట్యాంకులుగా మార్చారనీ విమర్శించారు. ట్యాంకుల్లో బోర్ నీళ్లు, భగీరథ నీళ్ళు కలుస్తున్నాయనీ ఈ విధానానికి స్వస్తి పలకాలన్నారు.ఇక నుండి మిషన్ భగీరథ నీటికి ప్రత్యేక ట్యాంకు, ప్రత్యేక పైపులైను ద్వారానే నీటిని సరఫరా చేయాలనారు. ప్రతి వ్యక్తికి 100 లీటర్ల నీటి సరఫరా నుండి 150 లీటర్ల నీటి సరఫరా పెంచేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలన్నారు. మునుగోడు ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతం కాబట్టి శుద్ధి చేసేన త్రాగునీరు అందించడంలో అధికారులు బాధ్యతారహిత్యంగా వ్యవహరించొద్దంటూ చురకలు అంటించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని నీటి లభ్యత వనరులను పెంపు, పంపుల కెపాసిటీ పెంపు, కొత్త వాటర్ ట్యాంక్ నిర్మాణాలను చేపట్టాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో నల్గొండ జిల్లా మిషన్ భగీరథ ఎస్ ఈ నాగేశ్వర రావు, యాదాద్రి జిల్లా ఎస్ఈ కృష్ణయ్య, మిషన్ భగీరథ ఈఈ లు డీఈలు, ఏఈలు, వివిధ మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను ఘనంగా సన్మానించిన పిసిసి ప్రధాన కార్యదర్శి



భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో దేశ ఉప ప్రధాని గొప్ప సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వారు నిర్వహించిన కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించి ఈసందర్భంగా మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ శ్రీ హనుమంతరావు, మహాత్మా జ్యోతిబా పూలే, బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ కన్న కలలు వారి ఆశయాలను చూత తప్పకుండా జిల్లా కలెక్టర్ అనునిత్యం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల చెందిన ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులను అనునిత్యం ప్రోత్సహిస్తూ వసతి గృహాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు వాళ్లకు కావాల్సిన మౌలిక వసతులు ప్రభుత్వ పరంగా అందిస్తున్న ఆహారం పట్ల మెనూ ప్రకారం పెట్టిపిస్తూ స్టడీ మెటీరియల్ అందిస్తూ విద్యార్థిని విద్యార్థులకు అనేక విధాలుగా ప్రోత్సాహాలు అందిస్తున్నందుకు వారిని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది ముఖ్యంగా పేదలు అనారోగ్యాలకు ప్రవేట్ ఆసుపత్రులలోకి వెళ్లి వైద్యం చేసుకోలేని నిరుపేదలకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించడం కోసం జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఆసుపత్రులు సందర్శిస్తూ పేద ప్రజలకు అందిస్తున్న వైద్యం పట్ల పరిశీలిస్తూ ప్రభుత్వ పరంగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే పేద రోగులకు కావలసిన మెడికల్ టెస్టులను కూడా చేపిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే గర్భిణీ స్త్రీలకు డెలివేలు చేపించుకునే విధంగా ఎంతో ద్రోధ పడుతున్నాడని ప్రమోద్ కుమార్, జిల్లా కలెక్టర్ హనుమంత రావుని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ సేవాదళ్ అధ్యక్షులు ప్రకాష్ పాల్గొనడం జరిగింది.

# మేకల నాగిరెడ్డికి నివాళులర్పించిన పాశం గోపాల్ రెడ్డి

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడు మండల పరిధిలోని వద్దిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల నాగిరెడ్డి ఇటీవల అకాల మరణం చెందాడు.శనివారం నాగిరెడ్డి పెద్దకర్మ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట నాయకులు పాశం గోపాల్ రెడ్డి వద్దిరెడ్డి గూడెం గ్రామంలోని నాగిరెడ్డి నివాసంలో నాగిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూనూరు సైదిరెడ్డి,వేముల యాదయ్య,కమతం జగదీష్ రెడ్డి,రాజేష్ రెడ్డి,మేక రఘుపతి రెడ్డి,ముడుసు నిశాంత్,నాగార్జునా చారి తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వారిచే

## పాశం గోపాల్ రెడ్డికి ఘన సన్మానం



గుర్రంపోడ్, మేజర్ న్యూస్ : గుర్రంపోడ్ మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం 8వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం బీఆర్ఎస్ రాష్ట నాయకులు పాశం గోపాల్ రెడ్డి దేవాలయానికి విరాళం ప్రకటించారు. ఈ నేపథ్యంలో దేవాలయ చైర్మన్ జాల పెద్ద సత్తయ్య యాదవ్, పూజారి కిరణ్ కుమారా చార్యులు పాశం గోపాల్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని దేవాలయాల అభివృద్ధికి ఎల్ల వేళలా తన సహకారం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజేష్ రెడ్డి, నాగార్జునాచారి పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



నూతనకల్, మేజర్‌న్యూస్ : భారత మాజీ ఉప ప్రధాని స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్వాయి పరశురాములు మాట్లాడుతూ అనగారిన వర్గాల అభ్యున్నతికి, సమ సమాజ స్థాపనకై జీవితకాలం కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాదారి లక్ష్మీకాంత్, ఇరుగు సోమయ్య, గంగాదారి పరుశురాములు, నకిరేకంటి చిరంజీవి, నవీల ఉపేందర్, బత్తుల మధుసూదన్ పాల్గొన్నారు.




**నల్గొండ :** డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 118వ జయంతి సందర్భంగా నల్గొండ పట్టణ కేంద్రంలో ఎన్జీ కాలేజీ వద్ద ఉన్న విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 1946లో జవహర్లాల్ నెహ్రూ ప్రధానిగా ఏర్పడిన తాత్కాలిక మంత్రివర్గంలో అతి చిన్న వయసు కలిగినటువంటి నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ వారు 1931లో బీఎస్సీ కంప్లీట్ చేసి రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించినటువంటి గొప్ప నాయకుడు వారు 40 సంవత్సరాలు పార్లమెంట్లో ఉండి కార్మిక శాఖ మంత్రిగా రైల్వే శాఖ మంత్రిగా ఉండి మంత్రి వర్గానికి ఉన్నది ఇచ్చినటువంటి గొప్ప నాయకుడు వారు ఉప ప్రధానిగా ఎదిగినటువంటి నాయకుడు కానీ ప్రధానమంత్రి కి అన్ని అర్హతలు ఉన్న ఆనాడు అగ్రవర్ణాలు అడ్డుకోవడం జరిగింది అప్పటినుంచి అస్పృశ్యత ఇప్పటివరకు కూడా పోకపోవడం చాలా శోచనీయం వారి ఆశయ సాధన కోసం బహుజనులు మొత్తం ఏకంగా వచ్చిన అవసరం ఎంతైనా ఉంది అని బీసీ సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి కూరేళ్ల విజయ్ కుమార్, జిల్లా కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్, అధికార ప్రతినిధి పుట్ట ఎంకన్న గౌడ్, జిల్లా కార్యదర్శి వల్ల కీర్తి శ్రీనివాస్, యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు యువజన సంఘం పగిళ్ల కృష్ణ పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని హస్తినాపురం కాలనిలో శనివారము బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తడక వెంకటేషం హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ సంద ర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలొ మాజి 4వ వార్డు కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, వ్యవస్థాపక అధ్యక్షులు పోతగళ్ళ దానయ్య, గౌరవ అధ్యక్షుడు పెద్దల యాదయ్యు, యువజన సంఘం అద్యక్షులు పోతగళ్ళ సతీష్, ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్, కొమ్ము సంధిప్, ప్రధాన కార్యదర్శి గ్యార సందిప్, సహాయక కార్యదర్శి పోతగళ్ళ నరేంద్ర, పెద్దల శివకుమార్, కోషాధికారి పడిగెల సురేష్, సాంస్కృతిక కార్యదర్శి నల్ల శ్యామ్, కొమ్ము గణేష్, క్రిడల కార్యదర్శి పెద్దల భానుచందర్,మాజి అద్యక్షులు పోతగళ్ళ బాలరాజు, జోగుబారెందర్, చెర్కునరేష్, పోతగళ్ళ దానయ్య (లచ్చి), పోతగళ్ళ శివకుమార్, పోతగళ్ళ శేఖర్, మూటపురం నవీన్, కొమ్ము శ్యాంసుందర్, కొమ్ము సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



**మునగాల :** కుల రహిత సమాజం కోసం పాటుపడిన తొలి తరం దళిత నేత,



సమతావాది, బడుగు బలహీన వర్గాల నేత, దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత, సమ సమాజ స్థాపన కై కృషి చేసిన దళిత తొలి దేశ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రాయ్ 118 వ జయంతి. మునగాల మండలం రేపాల గ్రామంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక సంస్కర్త పేరెల్లి బాబు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించి అనంతరం గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ బెజవాడ కృష్ణయ్య, చిట్యాల నర్సిరెడ్డి, పలువురు జగ్జీవన్ రాయ్ విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. సామాజిక సంస్కర్త పెరెల్లి బాబు మాట్లాడుతూ 50 ఏళ్లకు పైగా రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడిగా పేరున్న ఆయన నేటి రాజకీయ నాయకులకు ఆదర్శం అన్నారు. 1956 నుండి 1986 వరకు పార్లమెంటు సభ్యుడిగా కొనసాగి 30 ఏళ్ల పాటు కేంద్ర మంత్రిగా పనిచేయడం రికార్డుగా నిలిచిందన్నారు. భారత దేశ ఉప ప్రధానిగా పనిచేసిన జగ్జీవన్ రాయ్ నిర్ణయాల్లో పరిపక్వత, కష్టాల్లో మొక్కవోని ధైర్యం, చర్చల్లో మేధావి తనం వంటి లక్షణాలే జగ్జీవన్ ను విలక్షణ నాయకుడిగా చేశాయన్నారు. ప్రత్యర్థులను సైతం ఆకట్టుకో గల రాజనీతిజ్ఞత, పరిజ్ఞానం ఆయన సొంతమన్నారు. దళితులు జనజీవన స్రవంతికి దూరంగా కావటానికి ఇష్ట పడని జగ్జీవన్ సమానత్వం కోసం చివరి వరకు పోరాడిన యోధుడిగా జగ్జీవన్ చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు. విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో సామాజిక ఉద్యమాలలో పనిచేసిన ఆయన స్వతంత్ర సమరయోధుడిగా పోరాడిన ఆయన ఐదు దశాబ్దాల రాజకీయ జీవితాన్ని దళితుల హక్కుల కోసమే అంకితం చేశారన్నారు. అణగారిన కులాలకు ఓటు హక్కు కోసం, కనీస వేతనం చట్టం అమలుకు పనిచేసిన ఆయన 30 ఏళ్ల పాటు కేంద్ర మంత్రిగా కొనసాగారన్నారు. 1971లో భారత, పాక్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా సమర్థవంతంగా పనిచేశారని. వ్యవసాయ మంత్రిగా పనిచేసిన ఆయన హయంలో దేశంలో హరిత విప్లవం తీసుకురావడంలో జగ్జీవన్ రాయ్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు, విద్యార్థులు, మహిళలు, చిన్నారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

**హాలియా :** ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి



హాలియా మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గడుసు సైదీష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ హాలియా మండల అధ్యక్షుడు గార్లపాటి ప్రసాద్ మాదిగ ఆధ్వర్యంలో జరిగినది. ఎంఇఎఫ్ రాష్ట్ర నాయకులు మంద గౌతమ్, మేడిపల్లి మోహన్ రావు, బాబు జగ్జీవన్ రామ్ విజ్ఞానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బూడిద విజయ్, నకరికంటి సైదులు, కూర వెంకటయ్య, రావులపాటి రవిశంకర్, ఎడవెల్లి రంజిత్, యేసు రాజు, గోవర్ధన్, రావులపాటి ఎల్లయ్య, బరపాటి సైదులు, శేఖర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



**చిట్యాల :** దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం చిట్యాల పట్టణ కేంద్రంలోని కనక దుర్గ సెంటర్లో గల ఆయన విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్. అనంతరం బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్ మాట్లాడుతూ దేశానికి జగ్జీవన్ రామ్ చేసిన సేవలను కొనియాడారు 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం ఆల్ ఇండియా డిప్రెసెడ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించి కీలకపాత్ర పోషిం చారు. సామాజిక రాజకీయ ఉద్యమాలను ఏకకాలంలో నడిపి దళితుల అభివృద్ధికి పోరాడిన మహా వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చికిలం మెట్ల అశోక్, కన్నెబోయిన మహలింగం, పల్లె వెంకన్న గౌడ్, జయారపు రామకృష్ణ, ఆకుల వెంకన్న, కందాడి చంద్రారెడ్డి, దాసోజు నాగరాజు, రామాచారి పాల్గొన్నారు.

**చండూరు :** స్వాతంత్ర్య సమరయోధులు, భారత తొలి దళిత ఉప ప్రధానమంత్రి,



దళిత జాతి అభివృద్ధికై ఎంతో కృషి చేసిన మహనీయులు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు మాదిగ సంఘాల నాయకుల ఐఖ్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐఖ్య వేదిక కో-ఆర్డినేటర్ అన్నెపర్తి యాదగిరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, రాష్ట్ర దళిత నాయకులు అన్నెపర్తి శేఖర్, మాదిగ జెఎసి రాష్ట్ర నాయకులు కురుపాటి సుదర్శన్ ముఖ్య అతిథులుగా పాల్గొని బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన బాబూజీ ఎన్నో అవమానాలు ఎదురైనా దళిత జాతి అభివృద్ధి కోసం, సామాజిక సమానత్వం కోసం ఎంతో కృషి చేశారని, స్వతంత్ర్య భారతంలో కేంద్ర మంత్రిగా, తొలి ఉప ప్రధానమంత్రి గా సేవలందించారని ఆయన సేవలను కొనియాడారు. జగ్జీవన్ రామ్ గారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాదిగలు ఏ పార్టీలో ఉన్నా, ఏ సంఘంలో పనిచేస్తున్నా జాతి ప్రయోజనాల కోసం సమిష్టిగా, ఐఖ్యతతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ఇరిగి ఆంజనేయులు, ఇరిగి దుర్గా ప్రసాద్, ఇరిగి లక్ష్మయ్య, ఆకారపు యేసు, ఇరిగి శంకర్, అన్నెపర్తి వెంకటేశం, ఇరిగి చరణ్, తరి సురేష్, ఇరిగి రామకృష్ణ, పెరిక శంకర్, ఎల్వర్తి జగన్, గంటెకంపు అశోక్, ఇరిగి ప్రశాంత్, బుషిపాక శంకర్, మొండికత్తి నరసింహ, కురుపాటి యాలాద్రి, ఆకారపు గణేష్, పొట్టిపాక శ్రీను, బుషిపాక నగేష్, దుబ్బ విజయ్, అన్నెపర్తి ప్రవీణ్, కొమ్ము గణేష్, ఇరిగి శివ, ముత్తయ్య, లోకేష్ సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** స్వతంత్ర సమరయోధుడు గొప్ప సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్



అని మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మునుగోడు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ధోటి నారాయణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, కాంగ్రెస్ పార్టీ మునుగోడు పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కంచుకట్ల సుభాష్, మాజీ సర్పంచులు నడింపల్లి యాదగిరి, మిర్యల వెంకన్న, మదగోని రాజేష్ గౌడ్, పాలకూరి యాదయ్య, పందుల నర్సింహ, జక్కలి శ్రీను, మండల నాయకులు బీరప్ప, ఎండీ అన్వర్, దండు లింగ స్వామీ పాల్గొన్నారు.

**మోత్కూర్ :** బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని



ఎమ్మెల్యే మందుల సామేల్ పిలుపునిచ్చారు. శనివారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని హైస్కూల్ చౌరస్తా వద్ద బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.సతీష్ కుమార్, మేనేజర్ ప్రభాకర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, వివిధ పార్టీల నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జగ్జీవన్ రావు జయంతి



కోదాడ, మేజర్‌న్యూస్ : భారతదేశ మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని పార్టీల నాయకులు కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశానికి ఏమైనా చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, ఎస్.కె నయీమ్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, దళిత సంఘాల నాయకులు చింతాబాబు మాదిగ, ఏపూరి రాజు, కత్తి వెంకటేశ్వర్లు, గంధం పాండు, గంధం యాదగిరి, గుండె పంగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



**పారా సీతయ్య ఆధ్వర్యంలో**

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ సర్పంచ్ పాల సీతయ్య ఆధ్వర్యంలో జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా దగ్గర చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాలూరి సత్యనారాయణ,సైదా నాయక్, యాకూబ్, బాల్ రెడ్డి, గుండెల సూర్యనారాయణ యాదవ్, షఫీ, చింతలపాటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బారసోసియేషన్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రావు జయంతిని నిర్వహించారు.



**మోత్కూర్ :** మోత్కూర్‌లో బిఆర్ఎస్, బిజెపి, డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం తదితర సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్న బోయిన రమేష్, నాయకులు జంగ శ్రీను, చిప్పలపల్లి మహేంద్రనాథ్, కొండ సోమల్లు, గజ్జి మల్లేష్, మద్రి అనిల్, బయ్యని పిచ్చయ్య, చేతరాశి వెంకన్న, జంగ శివ, జిట్ట సాయికుమార్, నరేష్, బిజెపి పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల, మండల అధ్యక్షుడు మధుసూదన్ యాదవ్, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, పోచం సోమయ్య, సజ్జనం మనోహర్, మల్లేష్, కందుకూరి ప్రకాష్, డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం అధ్యక్షుడు గుమ్మిడేల్లి పరశురాములు, ఉపాధ్యక్షుడు ఊర సారయ్య, ప్రధాన కార్యదర్శి అన్నందాసు మత్స్యగిరి, తదితరులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్ రూరల్ :** దళితుల కోసం, దళిత ఉద్ధరణ కోసం పోరాటం చేసిన



వాళ్లలో బాబు జగ్జీవన్‌రామ్ ఒకరని పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు, 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వల్లపుదాసు కృష్ణగౌడ్ అన్నారు. శనవారం మున్సిపాలిటి కార్యాలయంలో నిర్వహించిన భారతదేశ మాజీ ఉన ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందడానికి కృషి చేసిన మహానీయులలో ఆయన ఒకరని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాశం రామరాజు, పోతనబోయిన రామ్మూర్తి, మారగాని శ్రీను, బడేటి నాగరాజు, పాలకూరి లాల్,సత్యం పాల్గొన్నారు.

**మిర్యాలగూడటౌన్ :** భారత మాజీ ఉన ప్రధానమంత్రి స్వర్గీయ బాబు జగ్జీవన్‌రామ్



భారతదేశానికి అందించిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్‌రూరల్ :** నిరుపేదల పాలిట పెన్నిధి బాబు జగ్జీవన్‌రామ్ అని బిసి




సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు దూళిపాళ శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావులు అన్నారు. శనివారం పట్టణంలోని బీసీ సంఘం కార్యాలయంలో భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జ్జగీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు చేపూరి నరసింహాచారి, కొట్టు శేఖర్, వల్లపుదాసు కృష్ణగౌడ్,యలక వెంకటేశ్వర్లు, తిరుమలశెట్టి మోహన్‌రావు, కర్నె కృష్ణ, సైదులు,వెంకటేశ్వర్లు, కొణతం సుధాకర్‌రెడ్డి, బైరీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

**బీబీనగర్ :** భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి



ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్ రెడ్డి,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్‌లు అన్నారు.శనివారం జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మండలకేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీహార్‌లోని సామన్యమైన రైతు కుటుంబంలో జన్మించిన బాబు జగ్జీవన్ రామ్ స్వతంత్ర సమయోధుడుగా,సంఘ సంస్కర్తగా రాజకీయవేత్తగా ఆయన దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. బడుగుబలహీన వర్గాల కోసం నిరంతరం శ్రమించిన గొప్ప వక్తి బాబు జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,ఆర్యవైశ్యమహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతల సుదర్శన్ రెడ్డి, సోమారం శంకర్, పొట్ట నవీన్‌కుమార్, బీఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి,సోమ శివకురామార్, నాయకులు పిట్టల అశోక్, టంటం జంహగీర్, పంజాల వెంకటేష్ గౌడ్, బక్కన దేవదాస్,మద్దూరి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** పట్టణంలోని రాజీవ్ స్మారక భవనంలో భారత మాజీ ఉపప్రధానమంత్రి



బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఐఎన్‌టియూసి పట్టణ అధ్యక్షులు ముత్యాల గణేష్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామచందర్ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రబంలో సామకూర రాజయ్య,అలిసేరి బాలరాజు పాల్గొన్నారు.

**సిపిఎం కార్యాలయంలో**

అమరజీవి జగ్జీవన్‌రామ్ అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నమని ఆయన ఆశయాల కోసం పనిచేస్తామని సిపిఎం పట్టణ కార్యదర్శి గోశిక కరుణాకర్ అన్నారు. శనివారం పట్టణంలో కందాల రంగారెడ్డి స్మారక భవనంలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కరుణాకర్ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.డి పాషా, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ, జోదాసు నరేష్, నాయకులు సంజీవరెడ్డి, కందాల రవీందర్‌రెడ్డి, బోయ యాదయ్య పాల్గొన్నారు.

**ఎంఆర్‌పిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో...**

మండల ఎంఆర్‌పిస్ కమిటీ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జ్జగీవన్‌రామ్ జయంతి వేడుకలనుశనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో, నవభారత నిర్మాణంలో దళిత, గిరిజన, బడుగు, బలహీనవర్గాల హక్కుల సాధనలో, హరితవిప్లవం కోసం ఎనలేని కృషి చేసిన మహానీయుడు అన్నారు. కార్యక్రమంలో శ్రవణ్‌కుమార్, వెంకటేష్, శ్రీనాథ్, యాదయ్య, రాము, మాజీ కౌన్సిలర్ కోరగోని లింగస్వామి, లింగస్వామి, సుదర్శన్, సాయిలు, కృష్ణ, లింగస్వామి, శ్రీనివాస్, సృజన్, భరద్వాజ్ పాల్గొన్నారు.



**తిరుమలగిరి :** తిరుమలగిరి మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బాబు జగ్జీవన్ రావ్ 118వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కందుకూరి మంగమ్మ మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయ సాధనకు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ అండాలు, ఆయా ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

**అడ్డగూడూర్ :** అడ్డగూడూర్ మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడిగా, రాజకీయ నాయకుడిగా భారతదేశ ఉప ప్రధానిగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం అన్నారు. ఆ మహానీయుడు అనుసరించిన మార్గం అందరికి ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జోజి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ లింగాల నర్సిరెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర పిసిసి నాయకులు ఇటికాల చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు బొమ్మగాని అంజమ్మ లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిత్తలూరు సోమన్న, బాలెంల విద్యాసాగర్, సురేష్, నాగరాజు, శ్రీను, లింగమల్లు, సోమన్న, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**తిరుమలగిరి :** తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎల్సోజు చామంతి నరేష్ పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి అణగారిన వర్గాలకు అభ్యుదయానికి కృషి చేసిన భారత అమూల్య రత్న గ్రహీత భారతదేశ ఉప ప్రదానిగా సేవలందించిన విషయాన్ని గుర్తు చేస్తూ ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, జిల్లా యువజన ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆఫీస్, దొడ్ల రమేష్, ఆంగోతు రాములు నాయక్, మార్కెట్ యార్డు సిబ్బందులు సురేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు ప్రేమ్‌ప్రసాద్, రామోజీ, సంతోష్, నాయకులు పాల్గొన్నారు.

**తుంగతుర్తి :** స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాన మంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకోని మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి తుంగతుర్తి మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మెన్ చింతకుంట్ల వెంకన్న, నాయకులు కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఉప్పుల రాంబాబు, కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బిగ్రేడ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కాసర్ల గణేష్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెండం రామ్మూర్తి, యూత్ కాంగ్రెస్ నూతనకల్ మండల అధ్యక్షులు అశోక్ యాదవ్, దాసరి శ్రీను, అప్పల అజయ్, కలకోట్ల మల్లేష్, మాచర్ల అనిల్, వెంకన్న, వంశీ, సిద్దిక్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



### అర్హులైన అందరికీ

# మహాలక్ష్మి చేయూత పథకాలు ఇవ్వాలని బిజెపి డిమాండ్



చండూరు, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలలో భాగంగా ఆసరా పెన్షన్లు 4000 రూపాయలు, మహాలక్ష్మి పథకం ద్వారా అర్హత కలిగిన మహిళలందరికీ ప్రతినెలా 2500 రూపాయలు ఇవ్వాలని బిజెపి మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నోటికొచ్చిన హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పదిహేను నెలల గడుస్తున్నా ఏ ఒక్క హామీ కూడా సంపూర్ణంగా అమలు చేయకపోవడం సిగ్గుచేటని తీవ్రంగా విమర్శించారు. మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో అర్హత కలిగిన పెన్షన్ దారులు, మహిళల నుండి దరఖాస్తులను స్వీకరించారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అర్హులందరితో కలిసి తహశీల్దార్ కార్యాలయం ఎదుట త్వరలో ధర్నా నిర్వహిస్తామని ప్రకటించారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారం చేపట్టి, మొండి చెయ్యి చూపెడుతున్న కాంగ్రెస్ పాలనపైన ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చ అధికార ప్రతినిధి కోమటి వీరేశం,జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి,సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ రవిరాల శ్రీను,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పేర్ల గణేష్ , జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మాధగొని నాగార్జున,మున్సిపల్ అధికార ప్రతినిధి భూతరాజు స్వామి,ఓబీసీ మోర్చా మున్సిపల్ అధ్యక్షుడు గందు శ్రీకాంత్, తోకల రవీందర్, భూతు అధ్యక్షుడు మాల్కేడి రాజేష్ కన్న,భూతరాజు గణేష్ పాల్గొన్నారు.


# అధ్యక్షునిగా వెంకన్న నాయక్

నూతనకల్, మేజర్‌న్యూస్ : ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎంల జిల్లా అధ్యక్షునిగా మండల పరిధిలోని మిర్యాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వాంకుడోత్ వెంకన్న నాయక్ ఎన్నికైనట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా మధుసూదన్ రెడ్డి, కోశాధికారిగా నాగయ్య, అసోసియేటెడ్ అధ్యక్షులుగా గోపిరెడ్డి, బింగి శ్రీనివాస్, మహిళ అసోసియేటెడ్ అధ్యక్షురాలుగా వరమ్మ, సావిత్రి, కార్యదర్శులు అంజయ్య, బాలు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా జహీర్‌లతో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.





# కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మినరసింహస్వామి పుణ్య క్షేత్రంలో శనివారం భక్తులు స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు కళ్యాణంతో పాటు సుదర్శన నరసింహ హెూమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచనారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హెూమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి 9:45 నిమిషములకు ద్వారబంధన. శనివారం వివిధ విభాగాల నుండి 55,50,207/-ఆదాయం సమకూరిందని ఆలయ అధికారులు తెలిపారు.

# పేదలకు ఆహార భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

## కొంపల్లి రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వెదిరే విజేందర్ రెడ్డి

మునుగోడు, మేజర్‌న్యూస్ : పేదలకు ఆహార భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని కొంపల్లి రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వెదిరే విజేందర్ రెడ్డి అన్నారు.శనివారం మండలంలోని కొంపల్లి గ్రామంలో పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం రేషన్ కార్డు లబ్దిదారులకు సన్న బియ్యంను పంపిణీ చేశారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదలకు అండగ ఉండే పార్టీ అన్నారు.అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చేది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు జాల వెంకటేశ్వర్లు,బోయపర్తి లింగయ్య,జిడిమడ్ల యాదయ్య,బాజా మనోజ్, తదితరులు పాల్గొన్నారు.



# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఈ కార్యక్రమ జిల్లా ఇంచార్జి బొజ్జ సంధ్య రెడ్డి హాజరయ్యారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి, జగ్జీవన్ రావు, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అంబెడ్కర్ చౌరస్తా నుండి ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించి సమావేశంలో పాల్గొన్నారు. సమావేశం అనంతరం ప్రతిజ్ఞ చేసారు.ఆ తర్వాత మోట కొండూరు మండలంలో నుతనంగా ఎన్నికైన గ్రామశాఖలను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువల పై ప్రజల్లో అవగాహన పెంచడంమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెడ్కర్‌ని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని కోరారు. గాంధీ, అంబెడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. నేడు పేద బలహీన వర్గాలప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులే ముఖ్యం అన్నారు.రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు అంబెడ్కర్ గాంధీ పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు. రైతుల పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి ప్రభుత్వం 2వేల 858 కోట్లు ఖర్చు చేసి ప్రతి ఒక్క పేద కుటుంబానికి ప్రతి మనిషికి ఆరు కిలోల చొప్పున ప్రతి ఒకరికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని, ప్రభుత్వం ఏ సంక్షేమ పథకం ప్రారంభించిన ముఖ్యంగా ముందుగా మహిళలకు ప్రాధాన్యం ఇస్తుందని, అందులో భాగంగా మొదటిగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు, ప్రతి ఒక్క కుటుంబానికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలు ద్వారా ప్రతి ఒక్క అర్హులకు సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని, ప్రతి ఒక్క కుటుంబానికి 500 కే గ్యాస్ ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ఒక్క అర్హులైన పేద కుటుంబానికి ఇంటికి 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్క సంక్షేమ కార్యక్రమంలో మహిళలను చైతన్యం పర్చుతూ ముందంజలో ఉండేలా ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. ప్రభుత్వం వచ్చాక ఎన్నో బ్రిడ్జిలు నిర్మించి ఆలేరు నియోజకవర్గంలో 120 చెరువులు నింపి పంటలు సమృద్ధిగా పండించుకుంటున్నామన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనేదే ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. మోటకొండూరు మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలలో అంగరంగ వైభవంగా జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణం

## - రెండవ భద్రాద్రిగా వేరుగాంచిన మిర్యాల

## - పలక రాముడిగా ప్రసిద్ధి చెందిన శ్రీ రఘు రాముడు

నూతనకల్, మేజర్‌న్యూస్ : రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన మండల పరిధిలోని మిర్యాల గ్రామంలోని శ్రీ శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రతి ఏడాది రంగ రంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించబడుతుంది. కళ్యాణానికి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి స్వామివారాల కళ్యాణం తిలకించి స్వామివారి కృపకు పాత్రులవుతారు. స్వామివారి కల్యాణానికి చుట్టుప్రక్కల గల గ్రామాలతో పాటు మహబూబాబాద్,వరంగల్, ఖమ్మం జిల్లాల నుండి భక్తులు విశేషంగా తరలివచ్చి కళ్యాణాన్ని తిలకించి తమ మొక్కులను తీర్చుకుంటారు. కోరిన కోరికలు తీర్చే స్వామిగా, సంతానం లేని వారికి సంతానం ప్రసాదించే భగవంతుడిగా ఇక్కడి శ్రీరాముడు ప్రతీక.ఆ స్వామివారు ఇక్కడ పలక రామునిగా అవతరించినందువలన భక్తులు తమ పిల్లలకు శ్రీ సీతారాముల సన్నిధిలో అక్షరాభ్యాసం చేయించడం ఇక్కడి విశేషత.

***ఆలయ విశిష్టత***

గత 500 సంవత్సరాలకు పూర్వం శ్రీరాముడు సీతా లక్ష్మణ సమేతంగా తన తండ్రి దశరథ మహారాజు కోరిక మేరకు 14 సంవత్సరాల వనవాసానికి అయోధ్య నుండి బయలుదేరి భద్రాచలం, పర్ణశాల వెళుతున్న సమయంలో ఇక్కడ కాసేపు సేద తీరాడని ప్రతీక. ఆ కారణం చేతనే ఇక్కడ శ్రీరామచంద్రుడు పలక రాముడిగా అవతరించాడని పూర్వికులు, పురాణ గాథలు చెబుతున్నాయి.

***ఆలయ నిర్మాణం***

ఆత్మకూరు ఎస్ మండలం ఇస్తాళపురం గ్రామానికి చెందిన కడారు పాపయ్య సహాయార్థం ఆలయ నిర్మాణం జరిగినట్లు,1942 లో గ్రామానికి చెందిన కాస రంగయ్య ఆధ్వర్యంలో ఆలయ సింహద్వారాన్ని అత్యంత వైభోపేతంగా నిర్మించినట్లు పూర్వీకులు చెబుతున్నారు.

***ప్రత్యేకత గల మహా గాలిగోపురం***

ఆలయ సింహద్వారం పై నిర్మించిన 80 అడుగుల ఎత్తు గల ప్రత్యేకత తో కూడిన మహా గాలి గోపురం చాలా విశిష్టతను సంతరించుకున్నది.ఈ గాలిగోపురం పై ఏర్పాటు చేసిన విగ్రహాలు,ప్రతిమలు అత్యంత సుందరంగా చెక్కబడడం ఇక్కడి విశేషం.ఈ చెక్కడాలు మహాభారత, రామాయణ యుద్ధ గాథలను కళ్ళకు కట్టినట్టుగా తెలియజేసేలా వాటిని రూపొందించారు.ఇవి ఆనాటి కాకతీయ రాజుల కళా నైపుణ్యానికి నిదర్శనంగా చెప్పబడుతున్నాయి.

***కల్యాణోత్సవ విశేషత..***



ప్రతి ఏడాది శ్రీరామ నవమి రోజు ఇక్కడ స్వామివారి కళ్యాణం జరుగుతుండడం విశేషమే కానీ భద్రాచలంలో స్వామివారి తలంబ్రాలు పడగానే ఇక్కడి తలంబ్రాలు పచ్చబడతాయని, అప్పుడు ఇక్కడ స్వామివారి కళ్యాణం జరపడం ఆనవాయితిగా వస్తుందని పూర్వీకులు, పురాణాలు చెబుతున్నాయి.కళ్యాణానికి ముందు ధ్వజస్తంభ ప్రాంగణంలో గరుడ ముందను ఎగురవేయడం ఇక్కడ పరిపాటిగా వస్తుంది.ఈ గరుడ ముద్దను ఎగరవేసినప్పుడు అందుకొని అది సేవించిన వారికి సంతాన ప్రాప్తి, అష్ట ఐశ్వర్య ప్రాప్తి, అత్యంత శుభము కలుగుతుందని ఇక్కడి ప్రజల విశ్వాసం.కళ్యాణం అనంతరం రథోత్సవం, మూడవరోజు బండ్లు తిరగడం వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఎంతో విశేషంగా జరిగే ఈ కళ్యాణం కమనీయమని,ఆ సీతారాముల కల్యాణాన్ని చూసినట్లయితే,ఆ శ్రీరాముని దర్శన భాగ్యం కలిగినట్లయితే ప్రతి ఒక్కరి జన్మ ధన్యమవుతుందని ఇక్కడి భక్తుల దృఢ విశ్వాసం.

# రేవంత్ సర్కార్‌లో ఏరులై పారుతున్న మద్యం

## బీఆర్ఎస్ పాదయాత్రను విజయవంతం చేయాలి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : గుట్టలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యువజన, విద్యార్థి, సోషల్ మీడియా ముఖ్య నాయకులతో ఎన్డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి. ఉగాది పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 60 మద్యం దుకాణాలను ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా మద్యాన్ని ఏరులై పారేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారని ఎన్డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. గ్రామ గ్రామాలలో బెల్టుషాపులను తెరిచే ఉంటాయని ఎక్సైజ్ శాఖ అధికారులు బాహాటంగానే చెప్పడం విడ్డూరమేనని ఆయన మండి పడ్డారు. శనివారం యాదగిరిగుట్ట పట్టణంలోని బీఅర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ వివిధ మండలాధ్యక్షులు, యువజన విభాగం, విద్యార్థి, సోషల్ మీడియా ముఖ్య నాయకులతో ఆయన సన్నాహక సమావేశం నిర్వహించారు. 'మళ్లీ కేసీఆర్ సర్కారే రావాలంటూ, ఈనెల 27న వరంగల్ లో జరిగే బీఅర్ఎస్ పార్టీ రజతోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య అధ్వర్యంలో గజ్వేల్ నియోజక వర్గంలోని మర్కూక్ దేవస్థానం వరకు చేబట్టిన పాదయాత్రను పై ఆయా నాయకుల అభి ప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడో రేపో పాదయాత్ర తేదీని ప్రకటిస్తామని అన్నారు. పాదయాత్రలో సుమారు 1,000 మంది పాల్గొనే విధంగా చేపట్టాల్సిన విధివిధానాలపై వివరించారు. ఒక్కో మండలంలో 200 నుంచి 250 మంది మించకుండా యవత, విద్యార్థి, సోషల్ మీడియా ప్రతినిదులు పాదయాత్రలో పాల్గొనాలని అన్నారు. పాదయాత్ర పట్టణంలోని స్వామివారి వైకుంఠ ద్వారం వద్ద ప్రారంభమైన మల్లాపురం మీదుగా తుర్కపల్లి మండల కేంద్రం, వాసాలమర్రి మీదుగా సాగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కేసీఆర్ పాలనే రావాలని కోరుతున్నారన్నారు. ఆయన వస్తేనే మా బ్రతుకులు మారుతాయని బావిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడికి వెళ్లినా కేసీఆర్ పాలనే బాగుందని ప్రజలు చెబ్బదం చూస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకోవాలన్న ఉద్దేశ్యంతో బడ్జెట్లో 50 వేల కోట్లు ఎక్సైజ్ శాఖ నుంచి సేకరించుకోవాలని చెప్పి, బార్లను ప్రారంభించేందుకు సిద్ధమయ్యారని అన్నారు. యువతకు మత్తులో దించి తాగుబోతులను చేసేందుకు రేవంత్రెడ్డి సర్కార్ చూస్తున్నదని తెలిపారు. అభివృద్ధిని బిక్కన పెట్టిన దనార్జనే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన పాలన సాగిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీల్లో ఏ ఒక్కటి సైతం అమలు చేయలేదన్నారు. రైతు భరోసా లేదు, రైతు బీమా లేదు, మహిళలకు తులం బంగారం రాలేదు. వృద్దులకు రూ.4,000 పింఛన్ రాలేదన్నారు. ఆడ పిల్లలకు స్కూటీలు ఇస్తామని ఇచ్చిన హామీని మరిచిపోయారన్నారు. ఆరు గ్యారెంటీలలో కేవలం ఒకటిన్నర అమలు చేసి చేతులు దులుపుకున్నారని అన్నారు. పీసీసీ అధ్యక్షుడి ఉన్న సమయంలో పరుగెత్తి లక్ష రుణం తీసుకోవాలని మేం రాగానే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రస్తుత సీఎం రేవంత్రెడ్డి డిసెంబర్ 9, ఆగష్టు 10, జనవరి 26 అంటూ తేదీలను మార్చాడే తప్పా. ఇప్పటి వరకు సగం మందికి కూడా రుణమాఫీ చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఅర్ఎస్ పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, గంగుల శ్రీనివాస్, పాలగాని వెంకటేష్ గౌడ్, పిన్నపునేని నరేందర్‌రెడ్డి, సట్టు తిరుమల్లేశ్, బొట్ల యాదయ్య, ఎండీ ఖలీల్, దీసు చందర్ గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బీకూ నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, బీఆర్ఎస్వీ జిల్లా కన్వీనర్ ప్రవీణ్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ ర్యాకల రమేశ్, సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్, వివిధ మండలాల యువజన విభాగం అధ్యక్షులు బీని కృష్ణంరాజు, ఎండీ ఆజ్జు, సందీళ్ల భాస్కర్ గౌడ్, పన్నాల నవీన్ రెడ్డి, ముక్కర్ల సతీశ్ యాదవ్, విద్యార్థి విభాగం నియోజకవర్గ కన్వీనర్ ఒగ్గు మల్లేశ్, మాజీ సర్పంచ్ కసావు శ్రీనివాస్ గౌడ్, నాయకులు మిట్ట వెంకటయ్య గౌడ్, శారాజీ రాజేశ్ యాదవ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మోటకొండూరు మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతా

## – ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య




భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, జిల్లా ఇంచార్జి బొజ్జ సంధ్య రెడ్డి హాజరయ్యారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి, జగ్జీవన్ రావు, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబెద్కర్ చౌరస్తా నుండి ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించి సమావేశంలో పాల్గొన్నారు. సమావేశం అనంతరం ప్రతిజ్ఞ చేసారు. ఆ తర్వాత మోటకొండూరు మండలంలో నుతనంగా ఎన్నికైన గ్రామశాఖలను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువల పై ప్రజల్లో అవగాహన పెంచడంమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెద్కర్‌ని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని కోరారు. గాంధీ అంబెద్కర్ ఆశయా లను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చింద న్నారు. నేడు పేద బలహీన వర్గాలప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులే ముఖ్యం అన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు అంబెద్కర్ గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు. రైతుల పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి ప్రభుత్వం 2వేల 858 కోట్లు ఖర్చు చేసి ప్రతి ఒక్క పేద కుటుంబానికి ప్రతి మనిషికి ఆరు కిలోల చొప్పున ప్రతి ఒకరికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని, ప్రభుత్వం ఏ సంక్షేమ పథకం ప్రారంభించిన ముఖ్యంగా ముందుగా మహిళలకు ప్రాధాన్యం ఇస్తుందని, అందులో భాగంగా మొదటిగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు, ప్రతి ఒక్క కుటుంబానికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలు ద్వారా ప్రతి ఒక్క అర్హులకు సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని, ప్రతి ఒక్క కుటుంబానికి 500 కే గ్యాస్ ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ఒక్క అర్హులైన పేద కుటుంబానికి ఇంటికి 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్క సంక్షేమ కార్యక్రమంలో మహిళలను చైతన్యం పర్చుతూ ముందంజలో ఉండేలా ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. ప్రభుత్వం వచ్చాక ఎన్నో బ్రిడ్జిలు నిర్మించి ఆలేరు నియోజకవర్గంలో 120 చెరువులు నింపి పంటలు సమృద్ధిగా పండించుకుంటున్నామని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనేదే ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. మోటకొండూరు మండలంలో ప్రభుత్వ కార్యాలయాలను ఈ ప్రజా ప్రభుత్వంలో నిర్మించి తీరుతామని అన్నారు. మోటకొండూరు మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామన్నారు.

# సన్నబియ్యం పథకం... పేద ప్రజలకు వరం...

## దేప కరుణాకర్ రెడ్డి



కనగల్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని కనగల్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం చైర్మన్ దేప కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కనగల్ మండలం ధర్వేశిపురం గ్రామంలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి 16 నెలల కాలంలోనే ప్రభుత్వం ఇచ్చిన హామీలను సైతం అమలు చేస్తుందని అన్నారు. యువత కోసం రాజు యువశక్తి పథకం ద్వారా ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఆర్థిక సహాయం ఇవ్వనుంది అన్నారు. సన్న బియ్యం పథకం పేద ప్రజల ఆత్మగౌరవ పథకం అని కొనియాడారు. రాబోయే కాలంలో నిరుపేదలకు అనేక పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్ట పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి దేవస్థానం చైర్మన్, మాజీ సర్పంచ్ చీదేటి వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకులు వడ్డగోని అంజయ్య, కంచరకుంట్ల చిన్న, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి వేడుకలు ప్రారంభం



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు శనివారం ప్రారంభమయ్యాయి. శ్రీరామనవమి వేడుకల సందర్భంగా నూతనంగా ద్వారపాలకులు, శిఖర పునః ప్రతిష్ఠ కార్యక్రమం శనివారం భక్తిశ్రద్ధలతో వేదమంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు. వేద పండితులు వావిలాల లక్ష్మీనారాయణ,శిష్య బృందం, గ్రామ పురోహితులు నాగులపాటి రాఘవశర్మ ఆధ్వర్యంలో కోదండ రామాలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహాలను ప్రత్యేక పూలతో అలంకరించి యజ్ఞ హోమాలు నిర్వహించారు. ఆదివారం జరగనున్న శ్రీసీతారామచంద్ర స్వామి వారి కళ్యాణానికి గ్రామస్తులు కుటుంబాలతో సహా అందరూ తరలివచ్చి కనులారా తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కమిటీ సభ్యులు కోరారు.కార్యక్రమంలో ఎస్ఐ రవీందర్ నాయక్, గ్రామ కార్యదర్శి ఇంజమూరి సైదులు, గ్రామ ప్రముఖులు చలసాని శ్రీనివాసరావు, కొడాలి భాస్కర్‌రావు, కొడాలి మట్టయ్య, వల్లభనే ని శ్రీహరి, చలసాని మాధవరావు,కొంజేటి కరుణాకర్‌రావు, చలసాని వెంకన్న, నాగేశ్వరరావు, సిరికొండ జానకిరాములు,మేకపోతుల శ్రీనివాస్, ప్రేమ్‌కుమార్, నాగరాజు, నవీన్,వెంకన్న, వెంకటాచారి, పిచ్చయ్య, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, అశోక్, భార్గవ్, నాగరాజు, కృష్ణ పాల్గొన్నారు.

# స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మ వారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించ డం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహిం చారు. ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ఈరోజు శ్రీ రామానుజ జీయర్ స్వామి వారికి నవకలశ పంచామృత అభిషేకం అర్చక స్వాములు నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్యక్షేత్రం లో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు,పసుపు,సుగంధ ద్రవ్యాలతో వేదమంత్రోచ్ఛారణలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులు సమర్పించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబ రాలు ధరింపజేసి, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారికి మంగళహారతులు సమర్పించారు భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# రైతులు ఆందోన చెందుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు

మిర్యాలగూడటౌన్, మేజర్‌న్యూస్ ః రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందక రైతులు ఆందోళ న చెందుతున్న జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని రైతులను మోసం చేస్తున్న ప్రతి అధికారిని, ప్రజాప్రతినిధులను నిలదీసే రోజులు ఉన్నాయని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు అప్పులు చేసి అత్యధిక పెట్టుబడులు పెట్టి వ్యవసాయం చేసిన రైతులకు కన్నీటి కష్టాలు తప్పడం లేదన్నారు. రైతుల కష్టం దోచుకుని వ్యాపారం కొనసాగిస్తున్న వారిపై పిడి యాక్టు కేసులు పెట్టి వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.



# వరి పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతుల విలవిల

## – మాజీ జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః సాగు ఆర్థికంగా భారమై ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు విలవిలలా డుతున్నారని మాజీ జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండల పరిధిలోని వేపలసింగారంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా వరి పంట కోతులు మొదలై సగానికి పైగా అయిపోయినప్పటికి ఇప్పటి వరకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడకుండా ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణి వలన రైతులు దళారులు, రైస్‌మిల్లర్స్ చేతిలో మోసపోతున్నాన్నారు. ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా కౌలు రైతులకు, రైతాంగానికి ఇచ్చిన హామీలో భాగంగా రుణమాఫీ, రైతుభరోసా, పండించిన ధాన్యానికి బోనస్ వంటి హామీలు అమలు చేయకపోవడం వలన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేతిలో రైతులు మోసపోయారని గుర్తు చేశారు. రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రిగా ఉన్న ఉత్తమ్‌కుమార్ రెడ్డి రైస్‌మిల్లర్స్‌తో మాట్లాడి ధరల స్థిరీకరణ చేయాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వం హాయాంలో కేంద్ర ప్రభుత్వం సహకరించికపోయినప్పటికి కరోనా కష్టకాలంలో కూడా రైతుల పండించిన చివరి కేజీ ధాన్యం వరకు ప్రభుత్వమే కొనుగోలు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అబద్ధపు మాటలు,. అసత్యప్రచారంతో కాలం వెల్లదీస్తుందన్నారు. సమావేశంలో మాజీ సర్పంచ్ అన్నెం శిరీషకొండారెడ్డి, బిఆర్ఎస్ మండల నాయకులు సారెడ్డి భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సామల హరిలీల, బ్రహ్మారెడ్డి, చడపంగు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దు

## ఎమ్మెల్యే మందుల సామెల్



అడ్డగూడూర్, మేజర్‌న్యూస్ ః యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. మండల కేంద్రంలోని అడ్డగూడూర్, చౌళ్ల రామారం గ్రామాలలో మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐకెపి కొనుగోలు కేంద్రంలోని వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని రైతులకు సూచించారు. దళారలకు అమ్మి మోసపోవద్దన్నారు. కొనుగోలు కేంద్రంలో విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందన్నారు. వరి ఏ గ్రేడ్ ధాన్యానికి 2320 రూపాయలు, బి గ్రేడ్ ధాన్యానికి 2300 రూపాయలు, సన్న వరి ధాన్యం పండించిన రైతులకు అదనంగా 500 రూపాయలు బోనస్ ఇస్తున్నామన్నారు. అందుచేత ప్రతి ఒక రైతు ప్రభుత్వం నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, అడ్డగూడూర్ సింగిల్ విండో చైర్మెన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి, వైస్ చైర్మెన్ చేడె చంద్రయ్య, మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ లింగాల నర్సిరెడ్డి, రాష్ట్ర పిసిసి నాయకులు ఇటికాల చిరంజీవి, తహసీల్దార్ శేషగిరిరావు, ఏవో పాండురంగాచారి, ఏఈఓ దయాకర్, ఏపిఎం వెంకటేశ్వర్లు, సిసిలు యాదయ్య, ప్రసాద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిత్తలూరు సోమన్న, బాలెంల విద్యాసాగర్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసరెడ్డి, పాండు, కడారి రమేష్, బాలెంల సురేష్, మందుల సోమన్న, మంటిపల్లి గంగయ్య, ఆసర్ల బీరుమల్లు, గంగరాజు, నాగరాజు, శ్రీను, లింగమల్లు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు దాసరి వీరలక్ష్మి, పసునూరి లక్ష్మి, తోట సుజాత, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

మోత్కూర్, మేజర్‌న్యూస్ : నేటి బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి బూతులో ఘనంగా జరుపుకొని జయప్రదం చేయాలని బిజెపి తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ కాప రవి కుమార్, కో కన్వీనర్ కూరాకుల వెంకన్న పిలుపునిచ్చారు. శనివారం మోత్కూర్‌లో బిజెపి పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల రెడ్డి అధ్యక్షతన ఆ పార్టీ మండల, పట్టణ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామాలలో బూత్ కమిటీలు ఏర్పాటు చేయాలని, రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను నిలిపి గెలిపించు కోవాలని, అందుకోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుల పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గుదే మధుసూదన్ యాదవ్, రైల్వే బోర్డు మాజీ మెంబర్ కొణతం నాగార్జున రెడ్డి, జిల్లా నాయకులు గౌరుశ్రీనివాస్, మాజీ అధ్యక్షులు పోచం సోమయ్య, దుంతి నర్సింహారెడ్డి, తౌలుపునూరి సంతోష్, జిల్లా కౌన్సిల్ ఎడ్ల రాము, గుంటి సతీష్, సజ్జనం మనోహర్, తిరుమలేష్, కందుకూరి ప్రకాష్, కన్నబోయిన కృష్ణ యాదవ్, జినుకల దశరథ, జక్క మోహన్ రెడ్డి, తీగల శ్రీధర్ గౌడ్, నల్ల మాసిరెడ్డి, నల్లపూవుల వెంకన్న, భక్తిని సతీష్, కమ్మగాని సైదులు, నర్సయ్య యాదవ్, ముక్కామల గణేష్, కమ్మగాని సైదులు, ఆళ్ల శివప్రసాద్, కడమంచి సైదులు, టంగుటూరి వెంకన్న, మరాటి విజయలక్ష్మి, వేముల దశరథ తదితరులు పాల్గొన్నారు.

***చింతలపాలెం :*** ఈ నెల 6వ తేదీన భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య పార్టీ నాయకులు,కార్యర్తలను కోరారు. శనివారం మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన మేళ్లచెర్వు, చింతపాలెం బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి బిజెపి కార్యకర్త తమ బూత్‌ల్లో బిజెపి జెండాను ఎగురవేయాలని సూచించారు. మాజీ ప్రధాని అటల్‌బిహారీ, వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలు, అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘణంగా నిర్వహించాలన్నారు. జమిలి ఎన్నికలు, వక్ఫ్‌బోర్డు అంశాల గురించి ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో బిజెపి మండలాల అధ్యక్షులు పత్తిపాటి విజయ్,గుండెబోయిన వీరబాబు, తుమ్మల శ్రీను, కేత శ్రీను, లింగరాజుయాదవ్, నరిసింహారావు, మస్తాన్‌రెడ్డి, బండారు నాగరాజు, కొమ్ము రమేష్, మామిడి వెంకటేశ్వర్లు, గురుస్వామి, వినోద్, సాలె గోపి, వేముల శ్రీను, భార్గవ్, రామకృష్ణ, రాంబాబు, ప్రదీప్ పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, సిఎంఆర్‌ఎఫ్ నిరుపేదల పాలిట వరం

## ఎమ్మెల్యే మందుల సామెల్

తిరుమలగిరి మేజర్ న్యూస్ ః కళ్యాణలక్ష్మి, సిఎం సహాయనిధి చెక్కులు నిరుపేదల పాలిట వరం లాంటిదని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. తిరుమలగిరి మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన సిఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి, మోత్కూర్, అడ్డగూడూర్, శాలిగౌరారం, మద్దిరాల, నాగారం, జాజిరెడ్డిగూడెం, నూతనకల్, తుంగతుర్తి మండలాలకు చెందిన 265 మందికి 8,683,000 సిఎంఆర్ఎఫ్ చెక్కులు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా మంజూరైన రూ.25 లక్షల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో విద్య, వైద్యానికి పెద్దపీట వేసిందని ప్రతి పేద కుటుంబానికి ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని తెలిపారు. త్వరలో రేషన్ కార్డులు ఇస్తామని అన్నారు. దేశ చరిత్రలో ఎస్సీ వర్గీకరణ చేసిన ఏకైక సిఎం రేవంత్‌రెడ్డి అని కొనియాడారు. అంతేకాకుండా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం సీట్లు కేటాయిస్తానని సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారని తెలిపారు. పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు చేస్తున్నామని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాజీవ్ యువ వికాసం ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు లాంటి పథకాలను అమలు చేస్తూ దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎల్సోజు చామంతి నరేష్, పిఏసిఎస్సీ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, డిప్యూటీ తహసీల్దార్ జాన్ మహ్మద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

